మీ గళం.. మా కలం...

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :192 ఎడిటర్: గొడిశాల సోమయ్య మంగళవారం 10-12-2024 పేజీలు :4 వెల : 2రూ

## చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే రోజు





నమస్తే హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా విజయోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా సచివాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. సీఎంతో పాటు మంత్రులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ రోజు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే రోజు అని అన్నారు. సోనియా జన్మదినం రోజే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ప్రకటన వచ్చిందని గుర్తు చేశారు. ఇందిరమ్మ రాజ్యం తీసుకొచ్చేందుకు అంతా కలిసి పోరాడామని అన్నారు. కాంగ్రెస్ వచ్చాక తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ లభించిందన్నారు. డిసెంబర్ 9 తెలంగాణ ప్రజలకు ఇష్టమైన రోజని, కృష్ణా, గోదావరి నదులు హైదరాబాద్‌లో ప్రవహించినట్లు ఉందన్నారు. ఈరోజు తెలంగాణ తల్లిని ప్రతిష్ఠించుకోవడం మన అదృష్టమని, తెలంగాణ వారికి ఎన్నో అవమానాలు ఎదురయ్యాయని అన్నారు. గతంలో ఒక పార్టీ కేవలం తమ కుటుంబం కోసమే ఆలోచించిందన్నారు. గతంలో ఒక పార్టీ కేవలం తమ కుటుంబం కోసమే ఆలోచించిందని, మా పార్టీ మాత్రం ప్రజల కోసం ఆలోచిస్తుందన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. పదేళ్లలో బీఆర్ఎస్ అప్పులకుప్పగా మార్చిందని దుయ్యబట్టారు. ఇందిరమ్మ రాజ్యం తీసుకొచ్చేందుకు అంతా కలిసి పోరాడామని, కాంగ్రెస్ వచ్చిన తర్వాతే రాష్ట్ర ప్రజలకు ఎంతగానో స్వేచ్ఛ లభించిందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్ అందించామని, అలాగే రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిన ఘటన కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. బీఆర్ఎస్ చేసిన అప్పులకు రూ.64 వేలకోట్ల వడ్డీ చెల్లించామని, ఇకపై ప్రతిఏటా డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు భట్టి తెలిపారు. ఇప్పటివరకు ఎవరూ తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టలేదని, తొలిసారి తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేశామన్నారు.

## ఆర్బీఐ కొత్త గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా.



నమస్తే హైదరాబాద్ : ఆర్‌బీఐ కొత్త గవర్నర్ సంజయ్ మల్హోత్రా నియామకం అయ్యారు. ఆయన పదవీకాలం వచ్చే 3 సంవత్సరాల వరకు ఉంటుంది. ప్రస్తుత ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ స్థానంలో ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రస్తుత ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ పదవీ కాలం కూడా డిసెంబర్ 10తో ముగియనుంది. 2022 సంవత్సరంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ (%ణఖీ%) సెక్రటరీ సంజయ్ మల్హోత్రాను రిజర్వ్ బ్యాంక్ (%=దీ×%) డైరెక్టర్‌గా కేంద్రం నామినేట్ చేసింది.సంజయ్ మల్హోత్రా రాజస్థాన్ కేడర్‌కు చెందిన 1990 బ్యాచ్ %×ూూ% అధికారి. నవంబర్ 2020లో %=జుజ% చైర్మన్, ఎండీగాఉన్నారు. దీనికి ముందు అతను ఇంధన మంత్రిత్వ శాఖలో అదనపు కార్యదర్శిగా కూడా పనిచేశారు. సంజయ్ మల్హోత్రా ఐఐటీ కాన్పూర్ నుండి ఇంజనీరింగ్ పట్టా పొందారు. అక్కడ ప్రిన్స్టన్ విశ్వవిద్యాలయం నుండి మాస్టర్స్ పూర్తి చేశాడు. గత 30 ఏళ్లుగా మల్హోత్రా పవర్, ఫైనాన్స్, టాక్సేషన్, ఐటీ, మైన్స్ వంటి విభాగాల్లో సేవలందించారు. ఇదిలా ఉంటే గతంలో ఉర్జిత్ పటేల్ హఠాత్తుగా రాజీనామా చేయడంతో ఆరేళ్ల క్రితం ఆర్‌బీఐ గవర్నర్‌గా శక్తికాంత దాస్ బాధ్యతలు చేపట్టారు. తన పదవీ కాలంలో కోవిడ్ కారణంగా దేశంలో తలెత్తిన ద్రవ్యోల్బణం సమస్యను నియంత్రించడంలో, ఆ తర్వాత ఆయన విశేషమైన కృషి చేశారు. అటువంటి పరిస్థితిలో అతని పదవీకాలం పొడిగింపు గురించి ఎటువంటి చర్చ జరగలేదు.

## అసెంబ్లీ వద్ద ఉద్రిక్తత..



నమస్తే హైదరాబాద్ : అదానీ రేవంత్ దోస్తీ పైన బీఆర్ఎస్ పార్టీ వినూత్న నిరసన చేపట్టింది. అదానీ రేవంత్ భాయ్ భాయ్ అంటూ టీ షర్టులతో గన్ పార్క్ నుంచి అసెంబ్లీకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు బయలుదేరారు. ఢిల్లీలో అదానితో కుస్తీ గల్లీలో దోస్తీ అంటూ నినాదాలు చేశారు. రేవంత్ రెడ్డికి ఎంత చెప్పినా వినడం లేదు అని మాకు టి షర్టు ఇచ్చి అసెంబ్లీలో నిరసన తెలియజేయమన్నారటూ కేటీఆర్ చురకలు వేశారు. తెలంగాణ తల్లి మాది కాంగ్రెస్ తల్లి నీది అంటూ బీఆర్ఎస్ నాయకులు నినాదాలు చేశారు. బతకమ్మ తీసి చేయి గుర్తు పెట్టిందంటూ నినాదాలు చేశారు. అసెంబ్లీ లోపలికి రానీకుండా బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకున్నారు. స్పీకర్ డౌన్ డౌన్ అంటూ బీఆర్ఎస్ నాయకులు నినాదాలు చేశారు. టీషర్టు తీసివేస్తే లోపలికి అనుమతి ఇస్తామని పోలీసులు తెలిపారు. వారితో కేటీఆర్, హరీష్ రావు పోలీసులతో వాగ్వాదానికి దిగారు.అసెంబ్లీ ప్రారంభానికి ముందు అసెంబ్లీ గేటు దగ్గర బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అరెస్ట్ అయ్యారు. అదానీ-రేవంత్ టీషర్టులతో అనుమతించబోమని బీఆర్ఎస్ నేతలను అడ్డుకున్నారు భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. అదానీ, రేవంత్ దోస్తానా అంటూ టీషర్టులతో అసెంబ్లీలోకి వెళ్లేందుకు ప్రయత్నం చేశారు. గన్ పార్క్ దగ్గర అమరులకు నివాళులు అర్పించిన తర్వాత టీషర్టులు ధరించి అసెంబ్లీకి బయల్దేరారు.అయితే అసెంబ్లీ గేటు దగ్గర భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. తమని లోనికి వెళ్లనివ్వాలంటూ గేటు దగ్గర నిరసన తెలిపారు. భద్రతా సిబ్బందితో బీఆర్ఎస్ నేతలు వాగ్వాదానికి దిగారు.

2లో

## ఆస్తి కోసం కొట్లాట..



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్: సినీ నటుడు మంచు మోహన్‌బాబుకు ఆయన చిన్న కొడుకు మనోజ్‌కు మధ్య ఆస్తుల పంపకాల విషయంలో గొడవ జరిగినట్లు మీడియాలో వార్తలు హల్‌చల్ చేశాయి. ఈ విషయం సినీ ఇండస్ట్రీతో పాటు.. అభిమానుల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పహాడీ షరీఫ్ పరిధిలోని మోహన్‌బాబు ఇంట్లో ఆస్తుల పంపిణీ జరుగుతున్న క్రమంలో స్కూలుకు సంబంధించిన వాటాల్లో విభేదాలు తలెత్తి మోహన్‌బాబు అనుచరులు వినయ్ ఇతర బౌన్సర్లు మనోజ్‌పై, ఆయన భార్య మౌనికపై దాడికి పాల్పడి గాయపరిచినట్లు.. గాయాలతోనే మనోజ్ తన భార్యతో కలసి పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసినట్లు వార్తలు వెలువడ్డాయి.ఈ విషయమై మహేశ్వరం డీసీపీని సంప్రదించగా డయల్-100కు కాల్ వచ్చిందని, వ్యక్తిగతంగా ఎవరూ ఫిర్యాదు చేయలేదని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా.. కాలుకు గాయం అయిన మంచు మనోజ్ తన భార్య మౌనికతో కలసి బంజారాహిల్స్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి వచ్చారు. తండ్రితో జరిగిన గొడవ విషయమై మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. మనోజ్, మౌనిక మాట్లాడటానికి నిరాకరించారు.


## మాట నిలబెట్టుకున్న టిల్లన్న



నమస్తే హైదరాబాద్ : టాలెంటెడ్ యంగ్ యాక్టర్ సిద్ధు జొన్నలగడ్డ.. స్టార్ బోయ్‌గా తెలుగు ఆడియన్స్ కి సుపరిచితులు. ఆయన ఇవాళ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. సీఎం రిలీఫ్ ఫండ్ కోసం రూ.15లక్షల చెక్కును అందించారు. రెండు తెలుగు రాష్ట్రాలను వరదలు ముంచినప్పుడు తనవంతు సాయం అందిస్తానని మాటిచ్చారు సిద్ధు జొన్నలగడ్డ. కాగా రెండు తెలుగు రాష్ట్రాలకు

2లో

## 50 అడుగుల లోతైన బోరుబావిలో పడిన ఐదేళ్ళ బాలుడు..



నమస్తే హైదరాబాద్ : రాజస్థాన్‌లోని దౌసా జిల్లా నుంచి ఓ విషాద కరమైన వార్త బయటకు వచ్చింది. నంగల్ రాజవతన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాళిఖండ్ గ్రామంలో 150 అడుగుల లోతున్న బోరుబావిలో ఐదేళ్ల చిన్నారి పడిపోయాడు. చిన్నారి బాలుడిని రక్షించేందుకు %ాణ=ఖీ, చీణ=ఖీ% బృందాలను కూడా రప్పించారు. పోలీసు ఉన్నతాధికారులు, అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. బోర్‌వెల్ లోపలకు ఆక్సిజన్ సరఫరా చేస్తున్నారు. సమాచారం మేరకు కాళిఖండ్ గ్రామానికి చెందిన ఐదేళ్ల చిన్నారి ఆర్యన్ బోరుబావిలో పడిపోయాడు. చిన్నారి బోరుబావిలో పడ్డాడనే వార్త తెలియగానే గ్రామంలో ఒక్కసారిగా కలకలం రేగింది. దీంతో కుటుంబ సభ్యులు కేకలు వేయడం ప్రారంభించారు.వెంటనే గ్రామస్తులు స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసు బృందం సంఘటనా స్థలానికి చేరుకుని ఘటనపై ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న జిల్లాకు చెందిన పోలీసు ఉన్నతాధికారులు ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందంతో సహా సంఘటనా స్థలానికి చేరుకున్నారు.

150 అడుగుల లోతులో చిక్కున్న ఆర్యన్

ఈ చిన్నారి 150 అడుగుల లోతులో చిక్కుకున్నాడని గుర్తించిన రెస్క్యూ సిబ్బంది వెంటనే రక్షించే పనులు మొదలు పెట్టారు. మరోవైపు నిరంతరం ఆక్సిజన్ ను సరఫరా చేస్తున్నారు. బోరుబావి దగ్గర సొరంగం నిర్మించేందుకు

2లో

# అసెంబ్లీ వద్ద ఉద్రిక్తత..

అనంతరం అసెంబ్లీలోకి వెళ్లేందుకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రయత్నించారు. దీంతో అక్కడ గందరగోళం ఏర్పడింది. వెంటనే నిరసన తెలుపుతున్న వారిని అరెస్ట్ చేసి.. బలవంతంగా వ్యానులో తరలించారు పోలీసులు.

# మాట నిలబెట్టుకున్న టిల్లన్న

కలిపి రూ. 30లక్షల ఆర్థిక సాయాన్ని ప్రకటించారు సిద్ధు జొన్నలగడ్డ. అందులో భాగంగానే ఇవాళ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసి రూ. 15లక్షలను అందించారు. తెలుగు రాష్ట్రాలను వరదలు ముంచెత్తినప్పుడు ఎమోషనల్ నోట్ పోస్ట్ చేశారు సిద్ధు జొన్నలగడ్డ. %-%ఇలా జరగకుండా ఉండాల్సింది. ఇదేం భావ్యం కాదు. ఇలాంటి ఇబ్బందికర పరిస్థితులు ఎవరికీ రాకూడదు. వరదల కారణంగా ఎంతో మంది నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి సమయంలోనే మనమందరం ఏకమయ్యి చేయూతనివ్వాలి. నా వంతుగా రూ. 30లక్షలను (ఏపీ, తెలంగాణకు తలా రూ. 15లక్షలు)ను వరద నివారణ నిధికి అందజేస్తాను. జరిగిన నష్టాన్ని డబ్బుతో భర్తీ చేయలేమని తెలుసు. అయినా ఏదో రకంగా కొందరి జీవితాలను పునరుద్ధరించడానికి, వారిలో నమ్మకాన్ని కలిగించడానికి ఈ డబ్బు ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాను%-% అని అందులో రాశారు. అప్పుడు తానిచ్చిన మాటను దృష్టి లో పెట్టుకుని, సిద్ధు ఇవాళ నేరుగా వెళ్లి సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి చెక్కును అందించారు. సిద్ధు జొన్నలగడ్డతో పాటు ఆయన తండ్రి సాయికుమార్ కూడా ఉన్నారు. కాంగ్రెస్ లీడర్ డాక్టర్ సి రోహిన్ రెడ్డి, మహేంద్ర, నిర్మాత కాశీ కొండ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 50 అడుగుల లోతైన బోరుబావిలో పడిన ఐదేళ్ళ బాలుడు..

తవ్వకాలు జరుపుతున్నారు. చిన్నారిని రక్షించేందుకు రెస్క్యూ టీమ్ సత్వరం పనులు చేపట్టింది. దీంతో పాటు నంగల్ రాజవతన్ పోలీస్, పాపాడ పోలీస్ స్టేషన్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ సహాయ కార్యక్రమంలో దౌసా ఎమ్మెల్యే దిన్ దయాళ్ బైర్వా కూడా ఉన్నారు.

# సిపిఐ నాయకుల పరామర్శ



హనుమకొండ, డిసెంబర్ 9 (నమస్తే హైదరాబాద్) స్టేషన్ఘన్పూర్ శివుని పల్లి గ్రామంలో సోమవారం ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ హనుమకొండ జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు రాస మల్ల దీన సోదరుడు గుర్రము దావీదు మరణించగా సిపిఐ నేతలు ఆయన భౌతికఖాయానికి పూలమాలలు వేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ పరామర్శలో హనుమకొండ జిల్లా సిపిఐ సహాయకార్యదర్శి మద్దెల ఎల్లేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మునిగాల బిక్షపతి, గిరిజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి మాలోత్ శంకర్ నాయక్, రాస మల్ల కుమార్, సిపిఐ ధర్మసాగర్ మండల కార్యదర్శి డిహెచ్పిఎస్ రాజారపు రత్నం, గుర్రపు కుమార్, ఎర్ర జయ, సౌందర్య, స్వప్నలు ఉన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



కాజీపేట డిసెంబర్ 09 నమస్తే హైదరాబాద్ కడిపికొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి రమేష్ ఆధ్వర్యంలో మన ప్రియతమ నాయకురాలు తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి. మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్మెట వెంకటరమణ గౌడ్. 45వ డివిజన్ అధ్యక్షుడు సట్ల సదానందం గౌడ్. కాజిపేట్ మండల్ ఎస్ సి సెల్ అధ్యక్షుడు రామ్. మాజీ కార్పొరేటర్ బస్కే శ్రీలేఖ కృష్ణ. లాదర్ల కుమార్. జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కట్కూరి రేవంత్. మండల వైస్ ప్రెసిడెంట్ నోటంకి సతీష్. నర్మెట వేణుగోపాల్ గౌడ్. బస్కే రవి. పైడిపాల శ్రీను. నర్మెట సుధాకర్ గౌడ్. బత్తిని విజ్జగిరి,నాగపూరి రాజయ్య, డామేరుప్పుల కోటేశ్వర్, గరిగే రాజు, ఎదునూరి రాంచేందర్, రుద్రోజు సంపత్, డా శ్రీనివాస్,హరి తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష తెలంగాణ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శాంతి రిలే నిరాహార దీక్ష

- ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరుతున్న ఉద్యోగులు
- సమగ్ర శిక్ష ఉద్యోగుల నాలుగో రోజు వంట వార్పు కార్యక్రమం





నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి డిసెంబర్ 9: విద్యాశాఖ పరిధిలో సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న మండలంలోని 28 మంది ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని మండల సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కసనబోయిన మల్లయ్య డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష తెలంగాణ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన శాంతి రిలే నిరాహార దీక్ష సోమవారం నాలుగవ రోజు వంట వార్పు కార్యక్రమం ఈ సందర్భంగా కన్నెబోయిన మల్లయ్య మాట్లాడుతూ..గత ఏడాది సెప్టెంబర్ 13న దీక్ష చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల వద్దకు వచ్చి నాటి పిసిసి అధ్యక్షుడు నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాబోయే కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయితే టీ తాగి వచ్చే లోపల తమ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మీ సమస్యలు ప్రభుత్వానికి ఇబ్బంది పెట్టేలగా లేవని అన్ని సమంజసమని ఆయన తెలిపారు. నమ్మి ఉద్యోగులు పూర్తి స్థాయిలో మద్దతు తెలిపి ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించిన నేటికి 368 రోజులు పూర్తయినప్పటికీ ముఖ్యమంత్రి నుంచి ఎలాంటి స్పందన లేకపోగా బాధాకరమన్నారు. గత 15 రోజుల క్రితం సమ్మె నోటీసులు ప్రభుత్వానికి అందించారు 6, 7, 8, 9 తారీకు నాలుగు రోజులపాటు అన్ని మండల కేంద్రాల్లో రాష్ట్ర వ్యాప్తంగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికీ ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకపోతే రేపటినుండి అన్ని జిల్లా కార్యాలయాల్లో ఎస్ఎస్సి ఉద్యోగులు 22000 మంది మీ నిరవధిక సమ్మెకు దిగుతామని ఉద్యోగులు హెచ్చరించారు. గత 16 ఏళ్లుగా వివిధ విభాగాల్లో రాష్ట్ర వ్యాప్తంగా 22,000 మంది ఉద్యోగులు ఎస్ఎస్సి పరిధిలో పనిచేస్తున్నారని ఇప్పటికి 5000 నుండి 20వేల వరకు మాత్రమే వారికి వేతనాలు చెల్లిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా సమాన పనికి సమాన వేతనం మహిళలకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు ,ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్ వంటి వాటిని కల్పించాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. అరకొర వేతనాలతో జీవితాలు వెల్లదీస్తున్న తమను ఆదుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏడాది కాలంలో అనేక విజ్ఞప్తులు,విన్నపాలు ఇచ్చిన తమ బాధలు పట్టించుకోవడంలేదని వాపోయారు. అనంతరం మండల విద్యాధికారి బోయిని లింగయ్య సహకారంతో నిరసనగా వంటావార్పు కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఎస్ఎస్సి ఉద్యోగులు వసంత, శ్రీను, ఉపేందర్, జ్యోతి, సరిత, విజయలక్ష్మి, రేణుక, మమత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ..

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు





దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు దేవరుప్పుల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అగ్ర నాయకురాలు తెలంగాణ ప్రదాత సోనియాగాంధీ 78వ పుట్టినరోజు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి భారీ ఎత్తున కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. సోనియా గాంధీని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉంచాలని ఆ భగవంతుని కోరుకుంటూ మరొక్కసారి సోనియాగాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సీతారాంపురం గ్రామంలో అనాధాశ్రమంలో అనాధలకు అన్నదానం చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు మాట్లాడుతూ రాహుల్ గాంధీ సోనియా గాంధీ నాయకత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలవేళ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలకు కట్టుబడి ఉన్నామని ఆయన అన్నారు. కాంగ్రెస్ అగ్ర నేతల మాటలను విశ్వ సించి ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పట్టం కట్టారని తెలిపారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యి ఏడాది పూర్తయిందని ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభమైందని వెల్లడించారు. రైతు రుణమాఫీ హామీ కూడా పూర్తయిందని తెలిపారు. 500 రూపాయల గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ హామీ కూడా అమలవుతుందన్నారు . సోనియా గాంధీ రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ఇస్తే తప్పే వ్యక్తులు కారన్నారు. పేద ప్రజల కోసం సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో. మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్, బిసి సెల్, ఎస్సీ సెల్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, తదితరులు, పాల్గొన్నారు

# విజయ పాల డైరీ నూతన కమిటీ చైర్మన్ గా రంపే భాస్కర్ ఎన్నిక

దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):దేవరుప్పుల మండలం చిన్నమడూరు గ్రామంలోని విజయ పాల డైరీ నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. చైర్మన్ గా రంపే భాస్కర్, కార్యదర్శి గూడ రవి, సహకార సలహాదారుడుగా రంపే మధు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. పాడి రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూసుకుంటామన్నారు. కేంద్రం లాభాల్లో నడిచేలా రైతులకు సహకరిస్తామని తెలిపారు. కాగా వారి ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.



# లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేసిన పీఏసి చైర్మన్ గాంధీ ,..



నమస్తే హైదరాబాద్( శేరిలింగంపల్లి న్యూస్ ) పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రప్రభుత్వం కృషి చేస్తుందని పీఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. సోమవారం శేరిలింగంపల్లి మండల పరిధిలోని కొండాపూర్,గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, మాదాపూర్, మియాపూర్, హఫీజ్ పెట్, చందానగర్ ,భారతి నగర్ డివిజన్లకు సంబంధించి కల్యాణ లక్ష్మి ,షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 59 మంది లబ్ధిదారులకు రూ. కోటి 59లక్షల 06వేల 844 ఆర్థిక సహాయాన్ని మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి పీఏసి చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడు తూ పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. నిరుపేదల అడా బిడ్డల పెళ్లికి దేశంలో ఎక్కడా లేని విధంగా కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకం ప్రవేశపెట్టడం జరిగినదన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, రఘునాథ్ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,గంగాధర్, చాంద్ పాషా, ఓ. వెంకటేష్, రజినీకాంత్, తిరుపతి, జాకీర్,పవన్ గౌడ్, నరేందర్ బల్లా లబ్ధిదారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హులైన పేద బ్రాహ్మణులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

## బ్రాహ్మణ సంఘాల అధ్యక్షుడు పాలకుర్తి శేషగిరిరావు

మేడిపల్లి (నమస్తే హైదరాబాద్) : పేదలకు సొంతింటి కల నెరవేర్చడానికి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ( ఓబీసీ )కోట క్రింద ఆర్థికంగా వెనుకబడిన అర్హులైన పేద బ్రాహ్మణ కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల స్థలాలు,5 లక్షల రూపాయలు గృహలక్ష్మి కింద ఇంటి నిర్మాణానికి మంజూరు చేయాలని బ్రాహ్మణ సంఘాల అధ్యక్షులు పాలకుర్తి శేషగిరిరావు మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.



# తుంగతుర్తిలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి డిసెంబర్ 09: కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు శ్రీమతి సోనియా గాంధీ గారి 78వ జన్మదిన వేడుకలను తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ తుంగతుర్తి మండల పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, తుంగతుర్తి టౌన్ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు యాదవ్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, మండల మహిళా అధ్యక్షురాలు పులి సత్తెమ్మ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పట్ల శంకర్ , వెంపటి గ్రామ శాఖ అధ్యక్షులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సగ్గం నర్సయ్య,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్ట గడుపుల అనూక్, పెద్ద బోయిన అజయ్ కుమార్,దేవరపు రమేష్, యాకన్న, నల్లు రామచంద్రారెడ్డి, కటకం వెంకటేశ్వర్లు, కటకం ఉప్పలయ్య, ముత్యాల వెంకటేశ్వర్లు, చర్లపల్లి సాయిలు, వీరబోయిన రాములు యాదవ్,నారాయణదాసు వెంకన్న, కలకోట్ల మల్లేష్, మంగళపల్లి నాగరాజు,



మంగళపల్లి ఆనందరావు, భూక్యా మధు, మిర్యాల శ్రీను,కొమ్ము జనార్ధన్,యూత్ కాంగ్రెస్ నాయకులు, వీరబోయిన గంగరాజు యాదవ్, ఉప్పుల శ్రీనివాస్,కొమ్ము జోహార్, రామడుగు నవీన్,కోరుకోప్పల నరేష్, బొంకురి రంజిత్, కొండగడుపుల నవీన్, మరికంటి నరేష్, మైనార్టీ నాయకులు ఎండి అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ ల ముందస్తు అరెస్టు

## అరెస్టులతో మా పోరాటాన్ని ఆపలేరు




దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్ ) సోమవారం చలో అసెంబ్లీ పిలుపు కార్యక్రమానికి పాల్గొనేందుకు వెళ్తున్న దేవరుప్పుల మండల వివిధ గ్రామాల మాజీ సర్పంచ్ లను దేవరుప్పుల మండల పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా అరెస్టయినా మాజీ సర్పంచులు మాట్లాడుతూ, తమకు రావాల్సిన బిల్లు నేటికి ఇవ్వక పొగ రాష్ట్ర వ్యాప్తంగా చలో అసెంబ్లీ ముట్టడి పిలుపునివ్వడం జరిగిందని కార్యక్రమానికి తరలి వెళ్తున్న క్రమంలో తమను అక్రమంగా అరెస్టు చేయడం తగదని అక్రమ అరెస్టులతో మా పోరాటాన్ని ఆపలేరని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో బానోత్.గేమానాయక్,బానోత్ రాజన్న,వర్రే. మధు,వంగ.వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు




నమస్తే హైదరాబాద్( శేరిలింగంపల్లి న్యూస్ ) సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని చందానగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద శేరిలింగంపల్లి సీనియర్ నాయకుడు, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు సౌందర్య రాజన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకల్లో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొని ఆమె చిత్రపటానికి పాలాభిషేకం చేసి జై సోనియమ్మ నినాదాలు చేశారు.

వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

ఈ కార్యక్రమంలో మిరియాల రాఘవ రావు, జెరిపేటి రాంచందర్, రఘుపతి రెడ్డి, ఊరిటీ వెంకట్ రావు, వీరేందర్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, కృష్ణ ముదిరాజ్ రాజ్, లింగంపల్లి డివిజన్ అధ్యక్షుడు మహమ్మద్ జహంగీర్, అల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షుడు మరేలా శ్రీనివాస్, గఫూర్, విష్ణువర్ధన్ రెడ్డి, కట్ల శేఖర్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, మైనారిటీ సెల్ చైర్మన్ మహమ్మద్ అజీముద్దీన్, కాటికే రాజేందర్, నర్సింహ గౌడ్, అయాజ్ ఖాన్, శివ కుమార్, సుదర్శన్, శివ కుమార్ ఆశీల, కృష్ణ, చిన్న, గోపాల్ , అశోక్, సుధాకర్, నర్సింహ, శ్రీహరి గౌడ్, కార్తీక్ గౌడ్, పద్మ రావు, రవి కుమార్ గౌడ్, యలమంచి ఉదయ్ కిరణ్, దిలీప్, సాయి కిషోర్ ముదిరాజ్, హనీఫ్, రషీద్, కుమార్ యాదవ్, మౌలానా, యాదయ్య, వెంకట్ నారాయణ, చందానగర్ డివిజన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మధు, లింగంపల్లి డివిజన్ అధ్యక్షుడు మహేందర్ కొడిచర్ల, హఫీజ్పేట్ డివిజన్ అధ్యక్షుడు జెరిపేటి రాజేష్, మహిళలు పార్వతి, తస్వీర్, జయ, శాంత, లలిత, పద్మ, విజయలక్ష్మి, ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో విద్యార్థులు రాణించాలి

## క్రీడల పట్ల ప్రభుత్వం ఎంతో కృషి



నమస్తే హైదరాబాద్ : పద్మానపల్లి గ్రామంలో సి ఎం కప్ అథ్లెటిక్స్ లో పాల్గొన్న శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.నాలుగు కోట్ల ప్రజల ఆశలకు ప్రాణం పోసి మా గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన తెలంగాణ రాష్ట్ర ప్రధాన శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా లింగాల మండలం పద్మానపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సీఎం కప్ అథ్లెంటిక్స్ క్రీడాలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి,రెండవ బహుమతి ఉల్లంగొండ్ల రాజు ఆధ్వర్యంలోలి నగదును అందజేసిన అనంతరం క్రీడాలో పాల్గొన్న గ్రామ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు మరియు గ్రామ యువకులు క్రీడలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులను అందజేసిన..బి రాష్ట్ర పార్టీ సీనియర్ నాయకులు రంగినేని శ్రీనివాస్ రావు ఈ కార్యక్రమంలో పాల్గొన్న.మండల పార్టీ అధ్యక్షులు కొత్త నాగేశ్వరరావు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ, పట్టణ అధ్యక్షుడు పూజారి వెంకటయ్య, గ్రామ నాయకులు హాథిరాం గ్రామ ప్రజలు తదితర నాయకులు పెద్దా ఏతున్న పాల్గొన్నారు.

# ఆటలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి - తహసిల్దార్ బ్రహ్మయ్య

నాగారం, నమస్తే హైదరాబాద్ :(డిసెంబర్ 9) ఆటలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని తహసిల్దార్ బ్రహ్మయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఈటూరు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ 2024 ఆటల పోటీల నిర్వహణలో భాగంగా వాలిబాల్ కబడ్డీ కోకో ఆటలను ప్రారంభించారు. అనంతరం మధ్యాహ్నం భోజనం పథకంను ఎంపీడీవో కె. మారయ్య, ఎంఇఒ ప్రభాకర్,ఎంపిఎస్ఒ లతో కలిసి పరిశీలించారు. విద్యార్థులకు పెడుతున్న భోజనం కిచెన్, డైనింగ్ హాల్ మెనును పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులతో ఇంటరాక్ట్ అయి మధ్యాహ్న భోజన పథకం మరియు ఆటల గురించి వారిని అడిగి తెలుసుకుని వారితో మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో



ఎంపిడిఓ, ఎంఇఒ, ఎంపిఎస్ఒ, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


# ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు

నమస్తే హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చి సమస్య కాలం ఆయన సందర్భంగా డిసెంబర్ 9 ఒక చరిత్ర దినోత్సవం తెలంగాణ ఇచ్చిన శ్రీమతి సోనియా గాంధీ గారి జన్మదిన , తెలంగాణ తల్లి అధికారికంగా ఆవిష్కరణ వేడుకలు లక్ష మందితో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం ప్రాంగణంలో చారిత్రాత్మక అద్భుతమైన ఘట్టం ఆవిష్కృతమైంది. నిర్దేశించిన సుముహూర్థం మేరకు సాయంత్రం 6.05 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు, తెలంగాణ పిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారు మంత్రులు, ఎమ్మెల్యేలు, రతాళధ్వనుల మధ్య తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ కమిషన్ సభ్యుడు రాపోలు జయప్రకాష్ గారు, పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ గారు పాల్గొనడం జరిగింది

# సినిమా



## నటి జయసుధ ఎక్కడ?



కంటే కూతుర్నే కనాలి%ా% ఇన్స్పెక్టర్ ఝాన్సీ%ా% ఆడపులి.. లాంటి సినిమాల్లో ప్రేక్షకులను అలరించిన సహజ నటి జయసుధ ఎన్నో వైవిధ్యమైన పాత్రల్లో నటించి తనకంటూ ఓ గుర్తింపు సంపాదించుకున్నారు. రీల్ లైఫ్‌లో ఏ పాత్ర చేసిన అతికినట్లు చేసిన ఆమె.. రియల్ లైఫ్‌లోనూ అంతే పేరు తెచ్చుకున్నారు. అటునటిగా, ఇటు రాజకీయ నాయకురాలిగా తనకంటూ ఓ మార్కును వేసుకున్నారు. కానీ గత కొంతకాలంగా అటు సినిమాల్లోనూ ఇటు పొలిటికల్‌గానూ యాక్టివిటీ ఎక్కడా కనిపించడం లేదు. దీంతో ఆవిడ రాజకీయాలకు గుడ్ బై చెప్పినట్లేనా? లష్కర్ మాజీ ఎమ్మెల్యే ఎక్కడా? అంటూ సర్వత్రా చర్చ నడుస్తుంది.తెలంగాణ ఏర్పాటు తర్వాత పొలిటికల్‌గా ఆమె రాణించలేకపోయారు. జయసుధ కాంగ్రెస్ పార్టీ తరపున 2009లో సికింద్రాబాద్ నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, రోశయ్య హయాంలో యాక్టివ్‌గా కనిపించిన ఆమె.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఆమె పొలిటికల్ యాక్టివిటీస్ తగ్గిపోయాయి. సినిమాలో సహజ నటిగా తన మార్క్ చాటుకున్న జయసుధ లష్కర్ ఎమ్మెల్యేగా ఏ మాత్రం గుర్తింపు సాధించలేకపోయారు. కాంగ్రెస్‌లోనే దశాబ్ద కాలంపైగా కొనసాగిన జయసుధ.. గత ఎన్నికలకు ముందు కాషాయ పార్టీ కండువా కప్పుకున్నారు. బీజేపీకి క్రిస్టియన్ల మద్దతు కూడగడతానని కూడా చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో కిషన్ రెడ్డికి మద్దతుగా ప్రచారం చేశారు. కానీ ఎన్నికల తర్వాత ఆమె గప్ చుప్ అయ్యారు. నేషనల్ లెవల్లో తన నటనకు అవార్డ్స్ వస్తాయని ఎన్నో ఆశలు పెట్టుకున్న జయసుధకు నిరాశే ఎదురైంది. ఈ కారణంగానే బీజేపీకి కూడా ఆమె దూరంగా ఉందనే ప్రచారం సాగుతోంది. మాంగల్య బలం, మంగళ్యానికి మరో ముడి చిత్రాల్లో నటించిన జయసుధ ఇటీవలే మూడో పెళ్లి చేసుకుందనే ప్రచారం జోరుగా వినిపించింది. విచిత్ర జీవితం.. వివాహ బంధం లాంటి సినిమాల్లో మెప్పించిన జయసుధ తన మూడో పెళ్లి ప్రచారాన్ని ఎక్కడా ఖండించలేదు. మొత్తానికి ఇంటిని దిద్దిన ఇల్లాలు.. ఎదురీతతో ఒంటరి పోరాటం చేస్తోంది.

## అరటిపండును ఖాళీ కడుపుతో తింటున్నారా..?



ఎక్కువమంది ఇష్టంగా తినే పండ్లలో అరటి పండు ఒకటి. అరటి పండులో ఎన్నో పోషకాలున్నాయి.. రోజూ ఒక మీడియం అరటిపండు తీసుకోవడం వల్ల విటమిన్.. రోజువారీ విలువలో 33% వరకు కవర్ చేయవచ్చు. అరటిపండ్లలో పొటాషియం, మెగ్నీషియం, భాస్వరం, కాల్షియం, ఇతర విటమిన్లు వంటి కీలక పోషకాలున్నాయి.. అరటి జీర్ణక్రియ, గుండె ఆరోగ్యానికి మంచిది.. అరటి పండ్లలో ఎక్కువగా ఉండే పెక్టిన్ పేగు పనితీరును మెరుగుపరుస్తుంది. పేగులోని ఆహారం త్వరగా జీర్ణమయ్యేందుకు సహకరిస్తుంది. అందులో ఉండే కరిగిపోయే గుణమున్న ఫైబర్ శరీరంలో కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచడంతోపాటు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది..అయితే.. అరటిపండును పరిమిత పరిమాణంలో తింటే అది ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది.. అటువంటి పరిస్థితిలో చాలా మంది ఈ పండుతో రోజును ప్రారంభిస్తారు. ముఖ్యంగా పాలు %-% అరటిపండు కలిపి తినడం అల్పాహారంలో ఒక భాగం.. ఇది ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. అయితే.. కొందరు ఉదయాన్నే ఖాళీ కడుపుతో అరటిపండును తినకూడదని వైద్య నిపుణులు చెబుతున్నారు.. ఖాళీ కడుపుతో ఎలాంటి వారు అరటి పండు తినకూడదో ఇప్పుడు తెలుసుకోండి..

ఇలాంటి వారు ఉదయాన్నే అరటిపండు తినకూడదు..

అరటిపండు చాలా సరసమైన ధరకు లభించే పోషకాహార పండు%ా% ఇది అన్నికాలలో సులభంగా లభిస్తుంది. ఇది ఆకలిని తీర్చడమే కాకుండా శరీరానికి శక్తిని అందిస్తుంది. బరువు పెరగాలనుకునే వారు ఈ పండును ఎక్కువగా తీసుకుంటారు. అయితే, చాలా మంది ఆరోగ్య నిపుణులు ఉదయం ఖాళీ కడుపుతో తినడానికి నిరాకరిస్తారు.పొట్ట సమస్యలతో బాధపడేవారు: ఉదయాన్నే ఖాళీ కడుపుతో అరటిపండు తినడం వల్ల ఎసిడిటీ లేదా గ్యాస్ వస్తే, దానికి దూరంగా ఉండటం మంచిది.. లేకుంటే కడుపు సమస్యలు పెరిగే అవకాశం ఉంది. వాస్తవానికి, ఇది కార్బోహైడ్రేట్లకు గొప్ప మూలం.. కాబట్టి కొన్నిసార్లు ఇది జీర్ణక్రియలో సమస్యలను కలిగిస్తుంది. అటువంటి పరిస్థితిలో, వాంతులు, కడుపు నొప్పి, అనేక ఇతర సమస్యలు సంభవించవచ్చు. మీరు దానిని తినవలసి వస్తే, ఇతర ఆహారాలతో కలిపి తినండి.

స్థూలకాయులు అరటిపండును తీసుకోవొద్దు: స్థూలకాయం ఉన్నవారు అరటిపండు తినడం వల్ల బరువు మరింత పెరుగుతుంది.. ముఖ్యంగా ఉదయం ఖాళీ కడుపుతో తింటే, శరీరానికి అధిక కార్బోహైడ్రేట్లు, కేలరీలు అందుతాయి.. ఇది బరువు పెరుగుటకు కారణమవుతుంది. బరువు పెరగడం వల్ల ఇబ్బంది పడే వారు ఉదయం, రోజంతా ఒకటి కంటే ఎక్కువ అరటిపండు తినకూడదు.

రక్తహీనత సమస్యలో: రక్తహీనత సమస్యతో బాధపడే వారు కూడా పరగడుపున అరటిపండును తినకూడదని వైద్య నిపుణులు చెబుతున్నారు.

డయాబెటిస్: డయాబెటిస్ ఉన్నవారు కూడా అరటి పండును తినకూడదు.. తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి..

అరటిపండు ఎప్పుడు తినాలి?

మీరు మధ్యాహ్నం అరటిపండు తినడం ఉత్తమం.. ఎందుకంటే ఈ సమయంలో మీకు నీరసంగా అనిపిస్తే, అప్పుడు అరటిపండు తింటే.. ఇది తక్షణ శక్తిని ఇస్తుంది.. మీ కడుపు కూడా ఎక్కువసేపు నిండుగా ఉంటుంది. సాయంత్రం లేదా రాత్రి చాలా ఆలస్యంగా తినడం మానుకోండి.

## ఉబర్ ను పరుగులు పెట్టించిన ఢిల్లీవాసి




క్యాబ్ సర్వీసులలో కారు విభాగంలో ఉబర్ కంపెనీ పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. అయితే ఢిల్లీకి చెందిన ఓ కస్టమర్ కు ఈ కంపెనీ సకాలంలో సర్వీసు అందజేయలేకపోయింది. దీంతో అతడు ప్రయాణానికి అవస్థలు పడ్డాడు. దీంతో కంపెనీపై కేసు వేసి గెలిచాడు. ఢిల్లీకి చెందిన ఉపేంద్ర సింగ్ తన భార్యతో కలిసి 2022 నవంబర్ లో ఇండోర్ వెళ్లడానికి ప్లాన్ చేసుకున్నాడు. ఢిల్లీ నుంచి ఇండోర్ వెళ్లే విమానానికి టిక్కెట్లు కూడా బుక్ చేసుకున్నాడు. ఈ నేపథ్యంలో తన ఇంటి నుంచి ఢిల్లీ విమానాశ్రయం వెళ్లడానికి తెల్లవారుజాము 3.15 గంటలకు ఉబర్ యాప్ లో క్యాబ్ ను బుక్ చేశాడు. ప్రయాణానికి అన్ని సిద్ధం చేసుకుని క్యాబ్ రాక కోసం ఎదురు చూశాడు. కానీ ఎంత సేపటికీ క్యాబ్ రాలేదు. ఫోన్ చేసిన సదరు కంపెనీ నుంచి సమాధానం రాలేదు, ఇక చేసేది లేక ట్యాక్సీ పట్టుకుని విమానాశ్రయానికి వెళ్లాడు. కానీ అప్పటికే వారు ఎక్కాల్సిన విమానం వెళ్లిపోయింది. ఉబర్ క్యాబ్ సర్వీసు సకాలంలో రాకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది.విమానం తప్పిపోవడంతో ఉపేంద్ర సింగ్ దంపతుల టూర్ ప్లాన్ కు ఆటంకం కలిగింది. విమానంలో ఇండోర్ కు తొందరగా వెళ్లి అక్కడ వివిధ పనులు నిర్వహించుకోవడానికి ప్లాన్ చేసుకున్నారు. అలాగే రిటర్న్ టిక్కెట్లు కూడా బుక్ చేసుకున్నారు. కానీ ఉబర్ క్యాబ్ సమాయానికి రాక విమానం వెళ్లపోవడంతో మరో రవాణా సాధనాలతో ప్రయాణం సాగించారు. ఉబర్ వల్ల తనకు కలిగిన అసౌకర్యానికి విసుగు చెందిన ఉపేంద్ర సింగ్ 2022 నవంబర్ 23న ఆ కంపెనీకి లీగల్ నోటీసు పంపాడు. అయితే దానికి ఉచర్ స్పందించలేదు. దీంతో ఢిల్లీలోని డిస్ట్రిక్ట్ కన్స్యూమర్ కమిషన్ లో ఫిర్యాదు చేశాడు. దాని నుంచి ఉపేంద్రసింగ్ కు అనుకూలంగా తీర్పు వచ్చింది. సర్వీసు లోపానికి ఉబర్ బాధ్యత వహించాలని చెప్పింది. దీంతో ఈ తీర్పుపై ఢిల్లీ స్టేట్ కన్స్యూమర్ డిస్ప్యూట్ రిడ్రెసల్ కమిషన్ కు ఉబర్ ఫిర్యాదు చేసింది. అయితే ముందు వచ్చిన తీర్పునే ఈ కమిషన్ సమర్థించింది. సర్వీసు లోపంపై ఉబర్ ఇచ్చిన వివరణ పారదర్శకంగా లేదని వ్యాఖ్యానించింది. ఉపేంద్ర సింగ్ కు కలిగిన అసౌకర్యానికి ఉబర్ బాధ్యత వహించాలని కమిషన్ తీర్పు చెప్పింది. ఆయనకు కలిగిన అసౌకర్యానికి రూ.24,100 నష్ట పరిహారం చెల్లించాలని ఆదేశించింది. అలాగే మానసిక బాధలు, న్యాయపరమైన చిక్కులను కవర్ చేయడానికి అదనంగా మరో రూ.30 వేలు చెల్లించాలని చెప్పింది.

## రోహిత్ శర్మ కీలక వ్యాఖ్యలు!

గౌతమ్ గంభీర్ మద్దతుతో హర్షిత్ రానా ఎంపికపై ఆసక్తికరమైన చర్చలు జరుగుతున్నాయి. 2024 ఐపీఎల్ సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) కోసం ప్రదర్శన కనబరిచిన హర్షిత్, ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టు సిరీస్‌లో కూడా తనదైన ముద్ర వేయడానికి ఎంపికయ్యాడు. అయితే, అడిలైడ్ పింక్ బాల్ టెస్టులో అతని ప్రదర్శన అంచనాలను అందుకోలేకపోయింది, మొదటి ఇన్నింగ్స్‌లో ఎక్కువ పరుగులు ఇచ్చి రెండవ ఇన్నింగ్స్‌లో ఉపయోగించని ఎంపికగా మిగిలిపోయాడు.హర్షిత్ రానా, నితీష్ కుమార్ రెడ్డి వంటి అనుభవం లేని ఆటగాళ్ల ఎంపికపై మొదట పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. అయితే, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ ఈ ఎంపిక వెనుక గట్టి నిర్ణయం తీసుకొని, యువ ఆటగాళ్లకు తన మద్దతు ఇచ్చాడు. హర్షిత్, నితీష్ ఇద్దరూ మొదటి టెస్టులో బాగా రాణించడంతో విమర్శకులు కూడా తమ సందేహాలను ఉపసంహరించుకున్నారు. హర్షిత్ బంతితో 4 వికెట్లు తీయగా, నితీష్ రెండు ఇన్నింగ్స్‌లలో కూడా ఫలవంతమైన స్కోర్లు సాధించి, ఒక వికెట్ కూడా తీసి జట్టుకు కీలకంగా నిలిచాడు. ఈ నిర్ణయం వెనుక గంభీర్ మాత్రమే కాదు, సెలక్షన్ కమిటీ చీఫ్ అజిత్ అగార్కర్ మద్దతు కూడా ఉందని సమాచారం. గంభీర్ కోచ్‌గా ఉన్న సమయంలో ఐపీఎల్‌లో హర్షిత్ రాణా ప్రదర్శన గంభీర్‌కి అతనిపై నమ్మకం పెంచిందని అనిపిస్తోంది.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..